





# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

03 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# నేటి నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్లు

- వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజక వర్గం పరిధిలో ఎన్నికలు
- నల్లగొండలోనే నామినేషన్ల స్వీకరణ
- 10వరకు నామినేషన్ల స్వీకరణ.. 27న ఎన్నికలు
- 12 జిల్లాల్లో ఓటు వినియోగించుకోనున్న 24,905 మంది టీచర్లు

**నల్లగొండ-నవభూమిబ్యూరో :** వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం నల్లగొండలోని కలెక్టరేట్‌లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. వచ్చే నెల 29తో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెల 29న షెడ్యూల్ విడుదల చేయగా నేడు నోటిఫికేషన్ జారీ చేయనుంది. నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తూ ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలోని అభ్యర్థులు నల్లగొండలోనే నామినేషన్లు వేయనున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు తీసుకోనున్నారు. ఈ నెల 11న స్క్రూట్నీ, 13న ఉపసంహరణ అనంతరం 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల యంత్రాంగం జిల్లాలో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ఆయా పోలింగ్ కేంద్రాల్లో 24,905 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**ఫలితాల లెక్కింపు కూడా నల్లగొండలోనే..**

పోలింగ్ అనంతరం కౌంటింగ్ కూడా నల్లగొండలోనే నిర్వహించనున్నారు. కౌంటింగ్‌కు సంబంధించి ఆర్జాలబావిలోని గిడ్డంగుల సంస్థ గోదాములో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల్లో మొత్తం 12 జిల్లాలు ఉండగా నల్లగొండ కలెక్టర్ ఆర్వోగా, ఇతర జిల్లాల కలెక్టర్లు ఏఆర్వోగా వ్యవహరించనున్నారు.

ఉమ్మడి మూడు జిల్లాల్లో 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లకుగానూ నల్లగొండలో 4,483, సూర్యాపేటలో 2,637, యాదాద్రిలో 9,21, సిద్దిపేటలో 163, జనగామలో 921, హన్మకొండలో 5,098, వరంగల్‌లో 2,225, మహబూబాబాద్‌లో 1,618, భూపాలపల్లిలో 323, ములుగులో 612, భద్రాద్రిలో 1,949, ఖమ్మంలో 3,955 మంది ఉన్నారు.

**ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం**

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డికి తెలిపారు. మూడు ఉమ్మడి జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడినట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ నోడల్ కమిటీలు ఏర్పాటు చేయడంతోపాటు బ్యాలెట్ బాక్సులు, పీఓ, ఏపీఓ, సిబ్బంది శిక్షణ, ఓటరు జాబితా తదితర పనులు చేస్తున్నామని తెలిపారు.

ఈ నెల 3న ఉపాధ్యాయ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె ఆయా శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దీనికి సంబంధించి అన్ని నోడల్ బృందాలను ఏర్పాటు చేయడంతోపాటు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

**ఆర్జాల బావి గోదాము పరిశీలన**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండలోని ఆర్జాలబావిలో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదామును కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి పరిశీలించారు. గోదాముల్లో ప్రస్తుతం ఉన్న స్టాక్‌ను వేరే గోదాముల్లోకి తరలించి రెండు గోదాములు స్రాంగ్ రూములకు ఇవ్వాలని ఎస్‌డబ్ల్యూసీ యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ దవాఖాన సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లను ఆమె పరిశీలించారు.ఆమె వెంట ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సర్వేల్యాండ్ రికార్డ్సు ఏడీ శ్రీనివాస్, ఆర్డీఓ ఆశోక్‌రెడ్డి, నల్లగొండ తాసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నీళ్లు..కన్నీళ్లు

**ఆలేరు-నవభూమి:** కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా రాజాపేట మండలానికి సాగు జలాలు అందించాలని స్థానిక పాలకులు ప్రయత్నం చేస్తుండక పోవడంతో కరువుతో రైతన్నలు అల్లాడుతున్నారు. కాల్వలు ఉన్నా నీళ్లు రాక, చెరువులు వట్టిపోయి, బోర్లు ఎండిపోయి పంట పొలాలు ఎండిపోతున్నాయి. మళ్లీ వలసలు మొదలై రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాజాపేట మండలానికి కాళేశ్వరం 15 ప్యాకేజీ ద్వారా గొలుసుకట్టు చెరువులు నింపి సాగు జలాలు అందించాలని రైతు జేఏసీ ఆధ్వరంలో గత పదిరోజుల నుంచి నిరసనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి మాత్రం స్పందన లేదు. గోదావరి జలాలు అందిస్తే ఈ ప్రాంతంలో సాగునీటి సమస్య తీరే అవకాశం ఉన్నది.

రాజాపేట మండలంలోని 11 గొలుసు కట్టు చెరువులు, 32 కుంటలను నింపి 35,131 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని గత బీఆర్ఎస్ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేయగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కృషితో రూ. 12 కోట్లు విడుదల చేశారు. మండలానికి తలాపున ఉన్న గంధమల్ల ప్రాజెక్ట్ నిర్మాణ పూర్తి కాక ముందే కాళేశ్వరం ప్యాకేజీ 15లో భాగంగా 29 కిలో మీటర్ల పొడవున బ్రాచ్ కెనాల్ కాల్వ తవ్వకాల కోసం మండలంలో 157 ఎకరాల భూమిని అధికారులు సేకరించారు. సింగారంలో 40.10 ఎకరాల భూమిలో సర్వే నిర్వహించి రైతుల నుంచి భూ సేకరణ పూర్తి చేసి పరిహారం సైతం అందజేశారు. ఆరు దశాబ్దాల కరువు నేలకు సాగు జలాలు అందించాలనే గొప్ప సంకల్పంతో 5 కిలో మీటర్ల మేర కాల్వ తవ్వకాల పనులు కూడా కొనసాగాయి. ఇంకా కొద్ది మేర తవ్వితే కాల్వ పనులు పూర్తయ్యేవి. త్వరలో గోదావరి జలాలతో గొలుసు కట్టు చెరువులు జలకళ సంతరించుకొని కరువు నేల తడిసి మరో కోనసీమగా మారుతుందనే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులను ఆగం చేసింది. ఏదో మార్పు వస్తుందని కలలు కన్న రైతులకు సాగు నీటితోపాటు అన్ని విధాలుగా కష్టాలు తప్పడం లేదు.

రాజాపేట మండల వ్యాప్తంగా ఎలాం టి జల వనరులు లేవు. బోర్లు బావుల మీదనే ఆధార పడి వరి సాగు చేస్తారు. గతేడాది వర్షాలకు చెరువుల్లో పుష్కలంగా నీరు ఉండడంతో భూగర్భ జలాలు పెరిగి యాసంగి 20 వేల పైగా ఎకరాలు వరి సాగు నోచుకుంది. ఈ యాసంగి చెరువులన్నీ నీళ్లు లేక వట్టి పోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా తగ్గి పోయి బోర్లు, బావు లు ఎండిపోతున్నాయి. వరి సాగు సగానికి పైగా పడిపోయింది. సిరులు పండే భూములకు సాగు జలాలు లేక పడావు పడ్డాయి. యాసంగి వరినాట్లు ఒక వైపు కొనసాగుతున్న క్రమంలో మరో వైపు వేసిన వరి చేన్లు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయి. రెండు కార్లు రైతు భరోసా రాక, పూర్తిగా రుణమాఫీ కాక సావుకార్ల వద్ద అప్పుల చేసి సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి రైతులు అరిగోస పడుతున్నారు. అన్నదాతలు అపర భగీరథుల్లా నీళ్ల కోసం జల్లెడ పడుతున్నారు. 1000 ఫీట్ల వరకు బోర్లు వేసినా దుమ్ము వస్తుందే తప్ప చుక్క నీరు బయటి రావడం లేదు. బోర్లు వేసి మళ్లీ రైతన్నలు అప్పుల పాలవుతున్నారు.

రాజాపేట మండలంలో ఇప్పటికే పంటలు ఎండిపోవడంతో రైతులు పశువులకు వదిలేస్తున్నారు. పాముకుంట శివారులో రాపోలు మధుసూదన్‌రెడ్డి, గొడుగు కొండయ్య, గొడుగు కిషన్, గుంటి బీరప్ప, కాకల్ల ఎల్లయ్య, కాకల్ల సత్తయ్య, చిక్క స్వామితో పాటు మరి కొంత మంది రైతుల 50 ఎకరాల వరి పొలాలు ఎండిపోయాయి. గత్యతరం లేక ఎండి పోయిన పంటను గొర్లు, పశువులకు మేపుతున్నారు.

చెరువులు వట్టి పోయి భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో కాంగ్రెస్ సర్కారుపై రైతన్నలు కన్నెర్ర చేస్తున్నారు. రాజాపేట మండలానికి కాళేశ్వరం 15 ప్యాకేజీ ద్వారా గొలుసు కట్టు చెరువులు నింపాలని జల సాధన కమిటీ ఏర్పాటైంది.

గత పది రోజుల నుంచి నిరసన దీక్షలు చేస్తున్నారు. సొంత నిధులతో కాళేశ్వరం 15 ప్యాకేజీ కాల్వ పనులు చేపడుతామని స్థానిక ఎమ్మెలే బీర్ల అయిలయ్య ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# గుడిబండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం హర్షణీయం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి





**కోదాడ ఫిబ్రవరి 2 (నవభూమి ప్రతినిధి)-** గుడిబండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోమాటి వరప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గుడిబండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం పట్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపడాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. గుడిబండ గ్రామాన్ని ఇందిరమ్మ ఆదర్శ గ్రామంగా ప్రకటించినందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి గ్రామ అభివృద్ధిలో సహకరించినందుకు వారికి అన్ని వేళల కృతజ్ఞత చూపాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, లంబూరి సూర్యం, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, ఇర్ల నరసింహారెడ్డి, తుమాటి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ యరగాని లక్ష్మయ్య,పులి రాజారావు, సోమపంగు శ్రీను, కుక్కడపు నాగరాజ, సైదులు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డికి ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 02** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం ఇటీవల 8వ వార్డు కౌన్సిలర్ గా పదవీ విరమణ చేసిన సామల మల్లారెడ్డికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీతవానిగూడెంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు ఆయనని శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వార్డు అభివృద్ధిలో తన వంతుగా కృషి చేసిన మల్లారెడ్డిని వారు అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకులు తంతర పల్లి వెంకటేష్ గౌడ్, తంతరపల్లి బాలరాజు గౌడ్, బండి మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్ ,బండి రాము గౌడ్, రాజుగౌడ్, బొంగు శివ శంకర్ గౌడ్ ,తంతరపల్లి అరవింద్ గౌడ్ ,కన్నె భాను యాదవ్, చెరుకు రాకేష్, తదితరులు పాల్గొన్నారు



# బ్రహ్మోత్సవాలలో ఘనంగా ధ్వజారోహణం





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 02-** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయం 48 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఘనంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు శిఖర కలశాభిఅభిషేక కార్యక్రమం నిర్వహించారు . అనంతరం నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి నిర్వహించి అనంతరం బసవ ముద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పద్మ బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేష్ ,వనం కృష్ణ , అటిపాముల నాగేష్, జిట్ట చంద్రమౌళి, పెండంపాండు, మెరుగు యతినందం, నక్క రామచంద్రం, బడుగు బలమని ,గుండు జయలక్ష్మి, దొరక పద్మావతి పుట్టబత్తిని శిరీష ,దేవాలయ ప్రధానఅర్చకులు దోరనాల కృష్ణ , అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి, దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్, బొమ్మ పాండు ,మేకల నరేందర్ తదితరులు ఉన్నారు.

# విధులకు నై.. క్రికెట్ పోటీలకు సై

- డ్యూటీకి డుమ్మా కొట్టి బ్యాట్, బాల్ పట్టిన 64 మంది కార్యదర్శులు
- సాగర్ నియోజకవర్గంలో వెలుగులోకి..
- పలువురికి షోకాజ్‌లు

**నల్లగొండ ఫిబ్రవరి 2 (నవభూమి ప్రతినిధి)-** నల్లగొండ జిల్లాలో 64 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసుల విష యం చర్చనీయాంశంగా మారింది. గత కొద్దిరోజుల కిందటే 99మంది కార్యదర్శులు గ్రూప్ పరీక్షలకు సిద్ధమయ్యే పేరిట విధులకు ఎగనామం పెట్టి సొంత పనులు చేసుకుంటుండటంతో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వారి సర్వీస్ బ్రేక్ చేసి ఆ తరువాత మానవతా దృక్పథంతో పోస్టింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇది జరిగి కొద్దిరోజులు కాకముందే కార్యదర్శుల్లో ఎలాంటి మార్పు రాకపోగా మరింత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు ఈ సంఘటన అద్దంపడుతోంది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గత నెలలో 29, 30, 31 తేదీల్లో ఎలాంటి సెలవులు లేకున్నా ఉన్నతాధికారులకు సమాచారంలేకుండా విధులకు గైర్హాజరయ్యారు. ఏకంగా ప్రీమియంలీగ్ క్రికెట్ పేరిట విధులకు డుమ్మా కొట్టిన కార్యదర్శులు హాలియాలోని ఓ కళాశాలలో క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వస్తున్నారంటూ ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బాధ్యత వహించి మొత్తం 64 మందితో టీమ్‌లు ఏర్పాటు చేసి ఆడించారు. కనీసం ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం, సెలవులు పెట్టలేదు. ఓ వైపు ప్రతిష్టాత్మకంగా అనేక సంక్షేమపథకాల కోసం సర్వేలు, గ్రామసభలు నిర్వహిస్తుంటే కార్యదర్శులు మాత్రం అవేమీ పట్టనట్లు క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురికి నోటీసులు ఇచ్చిన ప్రభుత్వాధికారులు వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన రోజే ప్రజాప్రతినిధుల ఫొటోలు పెట్టడమే కాకుండా సెలవులు పెట్టకుండా క్రికెట్ ఆడటంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎంపీడీవోల నుంచి నివేదిక తెప్పించుకుంటున్నాం జనవరి చివరల్లో నాగార్జునసాగర్ ప్రీమియర్ లీగ్ పేరుతో హాలియాలో గ్రామకార్యదర్శులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు తమ దృష్టికి వచ్చింది. దీనిపై ఎంపీడీవోల ద్వారా రిపోర్టు తెప్పించుకుంటున్నాం. ఇప్పటికే కొందరికి షోకాజ్ నోటీసులు జారీచేశాం. ఎంపీడీవోల రిపోర్టు అనంతరం ఎంతమంది పాల్గొన్నారు అనే విషయం స్పష్టమవుతోంది. అనంతరం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం

# నల్లగొండలో నగరోత్సవం

- చెర్వుగట్టు జాతరలో నేడు మొదటి ఘట్టం
- 5న తెల్లవారు జామున కల్యాణం

**నార్కట్‌పల్లి, నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 02** నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నల్లగొండలో నిర్వహించే నగరోత్సవంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఈ నెల 4న పాంచాహ్నిక దీక్షతో చెర్వుగట్టు ఆలయంలో ఉత్సవ పూజా కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 5న (బుధవారం) తెల్లవారుజామున కల్యాణం, 7న (శుక్రవారం) తెల్లవారుజామున అగ్నిగుండాలు, 8న (శనివారం) తెల్లవారుజామున అశ్వవాహన సేవ, అదేరోజు రాత్రి ఏకాంత సేవలు, మహాపూర్ణాహుతి, 9న (ఆదివారం) గ్రామోత్సవం చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో గజవాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. అల్లవరపు సుబ్రహ్మణ్యదీక్షితావధాని పర్యవేక్షణలో నీలకంఠ శివాచార్య, దేవస్థాన ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరస్వామి అర్చక పర్యవేక్షణలో ఉత్సవ విశేష పూజాధికాలను నిర్వహించనున్నారు. కాగా ఉత్సవాల్లో స్వామివారి కల్యాణోత్సవం, అగ్నిగుండాలకు భక్తులు పోటెత్తనున్నారు. అగ్నిగుండాల రోజున శివసత్తులు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. చెర్వుగట్టులో పట్టు వస్త్రాలు సమర్పించేదెవరు! ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయ ఎన్నికల కోడ్



అమల్లో ఉండటంతో చెర్వుగట్టు పార్వతీ జడల రామ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కు పట్టువస్త్రాలు సమర్పించే విషయంలో జిల్లా అధికార యంత్రాంగం సందిగ్ధంలో పడింది. ఈ నెల 2 నుంచి 9వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీ తెల్లవారుజామున పార్వతీ జడలరామలింగేశ్వరుల కల్యాణం జరగనుంది. అయితే ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను జిల్లాకు చెందిన మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు ప్రభుత్వ ప్రతినిధులుగా హాజరై సమర్పించడం ఆనవాయితీ. కానీ ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించే విషయంలో సందిగ్ధత నెలకొంది. అయితే కోడ్ అమలుకు ముందే ఉత్సవ ప్రక్రియ ప్రారంభమైనందున ఆనవాయితీని గౌరవిస్తూ ప్రభుత్వ పెద్దల చేత పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు అనుమతి కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాతపూర్వకంగా కోరనున్నట్లు సమాచారం. ఈసీ అనుమతిస్తే ఆనవాయితీ కొనసాగనుంది.

# తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ గుమస్తా యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





**తిరుమలగిరి, నవభూమి, ఫిబ్రవరి 02, సూర్యాపేట జిల్లా:** తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ గుమస్తా యూనియన్ నూతన కమిటీని ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా గాదరబోయిన లింగయ్య యాదవ్ ఉపాధ్యక్షులు. ఎరుకల దుర్గయ్య ప్రధాన కార్యదర్శి. మొగిలి యాకయ్య.కోశాధికారి. కొమ్ము బద్రి ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో పయ్యమ్ముల వెంకన్న ఏనుగుల నాగన్న తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి

### ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ



**కోదాడ ఫిబ్రవరి2(నవభూమి ప్రతినిధి):** వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు, వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, బల్లె పంగు స్వామి, కుడుముల చిన్న వెంకయ్య, సంజీవ్ రావు, కొత్తపల్లి శ్రీను, లింగారావు, కుడుముల కళ్యాణ్, పంది వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్,సోమపంగు శ్రీను, కర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లి ఇక్కత్ డిజైన్లు అద్భుతం

**భూదానపోచంపల్లి, ఫిబ్రవరి2(నవభూమి ప్రతినిధి)** పోచంపల్లి చేనేత ఇక్కత డిజైన్లు అద్భుతంగా ఉన్నాయని హైదరాబాద్‌కు చెందిన లకోటియా కాలేజ్ ఆఫ్ ఫ్యాషన డిజైన్స విద్యార్థుల బృందం కితాబు ఇచ్చింది. శనివారం భూదానపోచంపల్లిని సందర్శించిన విద్యార్థులు పట్టణంలోని రూరల్ టూరిజం సెంటర్, మ్యూజియంలోని లీవ్‌టుక్లాత ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. అనంతరం కళాపునర్వి హ్యాండ్లూమ్ యూనిట్‌తోపాటు చేనేత కార్మికుల గృహాలను, వస్త్ర తయారీ ప్రక్రియలను పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన, ప్రిన్సిపాల్ మహ్మద్ అజారుద్దీన ముజాహిద్, మేనేజింగ్ డైరెక్టర్ ఆఫన ముజాహిద్, డైరెక్టర్ గుఫ్రాన ముజాహిద్దీన, సెంట్రల్ మేనేజర్ భానుప్రియ, హెచవోడీ రుక్సానా, ఫ్యాకల్టీ సుష్మ, పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 02** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ ఆధ్వర్యంలో కేంద్రం బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెట్టుబడి దారి వ్యవస్థకు పట్టం కట్టినట్టు ఉంది కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని వారు విమర్శించారు . పేదవాడికి విద్య, వైద్య రంగాన్ని అందని ద్రాక్షలా మార్చిన ఈ బడ్జెట్ అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ పేదవాడు నడ్డి విరుస్తూ బడ్జెట్ తీరుని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టడం ఎంతవరకు సభబు వారు ప్రశ్నించారు. పెట్టుబడిదారుల రాయితీలను మొత్తం పేద ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేస్తూ వారి అధికార దాహం కోసం వారికి వత్తాసు పలుకుతున్న ఈ ప్రభుత్వం బడ్జెట్ సరికాదని వారు విమర్శించారు ఇకనైనా పేద ,మధ్య ,బడుగు, బలహీన వర్గాల సమకాలీన బడ్జెట్ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి ,పోణముని కృష్ణ, తదితరులు ఉన్నారు.

# పద్మశాలి ఐక్యవేదిక జిల్లా కమిటీలో కోదాడ వాసుల నియామకం

### జిల్లా ప్రచార కార్యదర్శిగా గొర్రె రాజేష్



**కోదాడ ఫిబ్రవరి 2 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ పద్మశాలి చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీలో కోదాడ వాసులు నియామకం అయ్యారు. పద్మశాలి సేవా సంఘానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరా మోహన్ చేతుల మీదగా పట్టణానికి చెందిన గొర్రె రాజేష్ సూర్యాపేట జిల్లా ప్రచార కార్యదర్శిగా, పిచుకల కోటయ్య జిల్లా సహాయ కార్యదర్శిగా,నక్క చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులుగా నియామకం పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో నియామకమైన వారిని పద్మశాలి సేవా సంఘం నాయకులు గోలి నాగరాజు, సంగిశెట్టి గోపాల్, చిట్టిప్రోలు గిరిప్రసాద్, గొర్రె సత్యనారాయణ లు అభినందించారు

# ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**భువనగిరి టౌన్ ఫిబ్రవరి2(నవభూమి ప్రతినిధి)**వ్యక్తిగత ఆరోగ్యంపై అంతా శ్రద్ధచూపాలని, అందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, బీబీనగర్ ఎయిమ్స్ సంయుక్తంగా భువనగిరి కోర్టులో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. న్యాయవాదులతో పాటు అన్ని రంగాల్లోని ప్రజలు రోజువారీ పని ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ధ్యానం లేదా నచ్చిన పనులు చేయాలన్నారు. ప్రమాదకరమైన క్యాన్సర్ నివారణకు అందరూ స్క్రీనింగ్ టెస్ట్‌లు చేయించుకోవాలన్నారు. కేసు వాయిదాల కోసం కోర్టులకు వచ్చే వృద్ధుల కోసం బార్ అసోసియేషన..

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

### కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానీ, వైస్ చైర్మన్ బషీర్



**కోదాడ ఫిబ్రవరి 2(నవభూమి ప్రతినిధి):** కోదాడ పట్టణంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీ, వైస్ చైర్మన్ బషీర్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో లగాన్ టీం కోదాడ జూనియర్ క్రికెటర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ సీనియర్ క్రికెట్ లెజెండ్ పోటీల ప్రారంభం బహుమతి ప్రధానోత్సవాల కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. క్రీడలు ఐకమత్యానికి స్నేహభావానికి ప్రతీకలు అన్నారు. వివిధ వృత్తులు నిర్వహించుకుంటూ కూడా క్రికెట్ క్రీడా ప్రతిభావంతంగా ఆడడం అభినందనీయమన్నారు. క్రీడాకారుల్లో స్ఫూర్తిని అభినందించారు. టోర్నమెంట్ కు మొత్తం ఎనిమిది జట్లు రాగా హెూరాహెూరీగా జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి బిబిఎంసీ ఏ టీమ్, ద్వితీయ బహుమతి ఎం ఎం ఎఫ్ సి తృతీయ బహుమతి సహారా యూత్ జట్లు కైవసం చేసుకున్నాయి. టోర్నమెంట్లో బెస్ట్ బ్యాట్స్మెన్ గా బి బి ఎం సి క్రీడాకారుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ గౌస్ అందుకోగా బెస్ట్ బౌలర్గా బిబిఎంసీ క్రీడాకారుడు జాకీర్ షీల్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ నయీమ్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, నాయకులు పంది తిరపయ్య, గంధం పాండు, మాజీ కౌన్సిలర్ ఖా, ఫయాజ్ భాయ్, నిర్వాహకులు షేక్ దస్తగీర్ అజ్జు , ఆత హర్, మహమూద్ , షారు, సుభాని, ప్రధాన దాతలు బి బి ఎం సి బి టీం జానీ, బి బి ఎం సి సీనియర్ టీం సభ్యులు, పలువురు సీనియర్ జూనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# ఢిల్లీ ఆదేశాలు పాటిస్తున్న మందకృష్ణ

### మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, నాగరాజు




**సూర్యాపేట ఫిబ్రవరి 2(నవభూమి ప్రతినిధి):** ఢిల్లీ పెద్దల నుంచి వస్తున్న ఆదేశాలను మంద కృష్ణమాదిగ రాష్ట్రంలో తూచా తప్పకుండా పాటిస్తూ, అన్నదమ్ముల్లాంటి మాదిగ, మాలల మధ్య చిచ్చుపెడుతున్నాడని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. పరువుహత్యకు గురైన వడ్లకొండ కృష్ణ భార్యను, కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి శనివారం పరామర్శించి, అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్నానని తనపై మంద కృష్ణమాదిగ వ్యాఖ్యలు చేశారని, రుజువులు చూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్ విసిరారు. రాజకీయ లబ్ధికోసమే దళితుల మధ్య ఎస్సీ వర్గీకరణ చిచ్చుపెడుతున్న మంద కృష్ణమాదిగను ప్రజలు నమ్మరన్నారు. వర్గీకరణ పేరుతో లబ్ధిపొందుతూ దళితులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. బీజేపీకి అనుకూలంగా ఉన్న కృష్ణమాదిగ కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలన్నారు. మాలల ఉనికి, హక్కుల కోసం సింహగర్జన పెట్టుకున్న తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇదేవిధంగా ఇతర కులసంఘాలు సమావేశాలు పెట్టుకుంటే ఎందుకు ప్రశ్నించరన్నారు. దేశాన్ని దోచుకుంటున్న కేంద్రంపై పోరాటంలో ముందుండాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఎవరికీ అనుకూలం కాదన్నారు. పరువుహత్యకు గురైన కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రజలంతా అండగా ఉంటారని, నిందితులను శిక్షించేలా చూస్తామన్నారు. రోజురోజుకూ దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ కుటుంబానికి తామున్నామని ధైర్యం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, నాయకులు పాల్గొన్నారు